

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 1 మార్చి 2025 | వెల : 4/-



## మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం
- నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం
- పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.
- ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు


# బెదిరిస్తే బెదరడానికి ఎవరూ లేరు

- కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారు
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు
- రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్ట్‌లకు అనుమతులు ఇస్తేనే కిషన్ రెడ్డి తెలంగాణకు రావాలి
- కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదు
- కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన పునాదులు వేస్తాం
- రాహుల్ గాంధీని ప్రధాన మంత్రినిచేసే వరకు విశ్రమించవద్దు: రేవంత్ రెడ్డి
- పదవులు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదన్న ముఖ్యమంత్రి
- కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయి
- పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి బెదిరిస్తే బెదరడానికి ఇక్కడ ఎవరు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి సైందవ పాత్ర పోషిస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరు చీకటి మిత్రులు అని అభివర్ణించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అడుగుతోన్న ప్రాజెక్ట్‌లకు అనుమతులు ఇస్తేనే తెలంగాణకు రావాలని కిషన్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. కేంద్రం ప్రత్యేకంగా తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. ఇన్ని సార్లు ముఖ్యమంత్రి వచ్చి అడుగుతోన్నా.. మీ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు మాత్రం తమను ఎందుకు అడగడం లేదని మోదీ కేబినెట్‌లోని మంత్రులు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణం ద్వారా బలమైన - మిగతా3లో



## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం

- ఇస్రో ఛీఫ్ నారాయణన్..
- "ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది
- కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము.



శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలంటూ

# విద్యార్థులకు పిలుపు

- రక్షణ శాఖ చారిత్రాత్మక విజయాల్లో కేంద్రం విశేష పాత్ర పోషిస్తుందని
- సైన్స్ అండ్ టెక్నాలజీలో వచ్చే మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి
- యూపీఐ లావాదేవీలలో భారత్ నేడు అగ్రగామిగా ఉంది
- గతేడాది అంటే.. 2024లో భారత్‌లో మాత్రమే రూ. 171 బిలియన్ల లావాదేవీలు జరిగాయి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది: రేవంత్ రెడ్డి



## ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

- జాలర్లను రక్షించిన సైన్యం
- జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది
- భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి

# అండగా ఉంటాం

- ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తామన్న మంత్రి
- ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న మంత్రి
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించామన్న మంత్రి



హైదరాబాద్

స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తామని, కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్య - మిగతా3లో




## ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

- ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై అమిత్‌షా సమీక్ష
- దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్యా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు
- అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి
- నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం

# విషాదాంతం!

- టన్నెల్‌లో తప్పిపోయిన 8 మంది కార్మికుల మృతదేహాలు గుర్తింపు
- టీబీఎం మిషన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్టింగ్ చేశారు
- బురద, శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టగా ఆ కార్మికుల మృతదేహాలు బయటపడ్డాయి
- దాదాపు మూడు మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలను ఉన్నట్లు గుర్తింపు
- జీపీఆర్ టెక్నాలజీ ద్వారా మృతదేహాల గుర్తింపు



నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం విషాదాంతమైంది. శుక్రవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో తప్పిపోయిన 8 మంది కార్మికుల మృతదేహాలను గుర్తించారు. ఏడో రోజు రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో గల్లంతైన కార్మికుల జాడ తెలుసుకోవడానికి చేపట్టారు. . టీబీఎం మిషన్‌ను దక్షిణ మధ్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్టింగ్ చేశారు. బురద, శిథిలాల తొలగింపు చర్యలు చేపట్టగా ఆ కార్మికుల మృతదేహాలు బయటపడ్డాయి. ఈరోజు కార్మికుల జాడ కోసం అత్యాధునిక 'గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ - మిగతా3లో

## విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిబిఎఫ్ పాదయాత్ర...
### డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్...



**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో పాదయాత్ర నార్లపూర్ నుండి నిజాంపేట ఎమ్మార్వో కార్యాలయం వరకు డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు.24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు.రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు,సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు.ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు.బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు.ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు డిబిఎఫ్ బత్తుల కోటేశ్వర్,స్వామి, జగన్,మద్దికుంట నర్సింలు,చంద్రం,బ్యాగరి రాజు, మహమ్మద్ యాకూబ్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కేదార్ మరణంపై అనుమానాలు



**హైదరాబాద్ :** ఆయనో ప్రొడ్యూసర్. దురదృష్టవశాత్తూ దేశం కాని దేశంలో చనిపోయాడు. ఆయన మరణం టాలీవుడ్‌ను కలచివేసింది. తెలంగాణలోని ప్రముఖులనూ కదిలించింది. కానీ ఇదంతా ఆయన మరణంతో వచ్చిన సానుభూతా?లేక బినామీగా ఉన్నాడన్న అనుమానంతో వచ్చిన సునామీనా.? దుబాయ్‌లో తీగలాగితే.. తెలంగాణలో ఎందుకు డొంక కదులుతోంది. ఇంతకూ ఆ ప్రొడ్యూసర్ దుబాయ్‌లో చనిపోవడం వెనుక ఏమైనా మిస్టరీ దాగుందా..? ఆయనకు రాజకీయ నేతలకు ఉన్న లింకేంటి..? టాలీవుడ్ ప్రముఖుల్లో ఎందుకింత ఆందోళన..? తెలంగాణ సీఎం వ్యాఖ్యల వెనుకున్న మర్మమేంటి..? అన్న చర్చ మొదలైంది.కేదార్ సెలగంశెట్టి.. టాలీవుడ్ నిర్మాత. ఆయన అకస్మిక మరణం..అటు టాలీవుడ్‌లో గుబులు పుట్టించగా.. రాజకీయాల్లో సెగలు రేపుతోంది. కేదార్ ఎలా చనిపోయాడో ఇప్పటివరకు దుబాయ్ పోలీసులు ప్రకటించలేదు. కానీ మన తెలంగాణలో ఆయన మరణంపై పొలిటికల్ పోస్టుమార్టం చాలా లోతుగా జరుగుతోంది?.అసలీ కేదార్ హిస్టరీ తవ్వితే.. తవ్వే కొద్దీ అనేక సంచలనాలు బయటపడుతున్నాయి. ముందుగా ఆయన దుబాయ్ కేంద్రంగా నిర్మాణ, స్థిరాస్తి రంగాల్లో వ్యాపారాలు నిర్వహించేవాడు. కేదార్ పైన నమ్మకంతో టాలీవుడ్ కు చెందిన పలువురు హీరోలు.. నిర్మాతలు.. దర్శకులు వందల కోట్లు పెట్టుబడులు పెట్టారు. వారికి కేదార్ బినామీగా వ్యవహరించాడని టాక్. తెలుగులో రెండు మూడు సినిమాలు కూడా ప్రొడ్యూస్ చేశాడు కేదార్. హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ తో గంగం గణేశా మూవీ తీశాడు. అదే ఉత్సాహంతో మరో రెండు భారీ ప్రాజెక్ట్‌లకు అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.కేదార్ గతంలో న్యూజెర్సీలో నైన్ డైమ్ టెక్నాలజీస్ అనే కంపెనీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. తర్వాత న్యూజెర్సీ నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి, టాలీవుడ్ పెద్దలతో పరిచయం పెంచుకున్నాడు. హైదరాబాద్‌లో ఉన్న పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతలతోనూ కేదార్‌కు మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. కేదార్ నిర్వహించే అనేక వ్యాపారాల్లో రాజకీయ నేతలకూ భాగస్వామ్యం ఉందని తెలుస్తోంది. అనతికాలంలోనే అటు సినిమా, ఇటు పబ్, రెస్టారెంట్ బిజినెస్‌ల్లో బిజీగా మారిపోయాడు కేదార్. ఒకవైపు సినిమాల నిర్మాణం, మరోవైపు పబ్బు బిజినెస్, ఇంకోవైపు రెస్టారెంట్ వ్యాపారం అంతా బాగానే నడిచింది. కానీ కేదార్ లైఫ్ 2024లో మరో టర్న్ తీసుకుంది. గతేడాది ఫిబ్రవరిలో ర్యాడిసన్ హోటల్‌పై జరిగిన దాడులతో కేదార్ పేరు ప్రముఖంగా వినిపించింది. డ్రగ్స్ పార్టీలో కేసు నమోదైన 11మంది నిందితుల్లో కేదార్ కూడా ఒకరు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా కేదార్‌కు పాజిటవ్‌గా రావడంతో.. ఏ5 నిందితుడిగా పోలీసులు చేర్చారు.డ్రగ్ కేసుకు సంబంధించి పలుమార్లు పోలీసుల విచారణకు కూడా హాజరయ్యాడు కేదార్. ఈ కేసు విచారణ సమయంలోనే కేదార్‌కు ఉన్న రాజకీయ పరిచయాలు బయటపడ్డాయి. దీంతో హైదరాబాద్ వదిలి దుబాయ్‌లోనే సెటిల్ అవ్వాలని కేదార్ నిర్ణయించుకున్నాడు. అప్పటి నుంచి దుబాయ్ కేంద్రంగా రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ వ్యాపారాలు చేస్తూ పలు లేక్‌వ్యూ ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రచారం ఉంది. దుబాయ్‌లోని ఓ పెద్ద ల్యాండ్ డెవలపింగ్ కంపెనీలో కేదార్ కీలక వాటాదారుగా ఉన్నారని కూడా చెబుతున్నారు. రియల్ ఎస్టేట్, కన్‌స్ట్ర క్షన్ కంపెనీలకు ఆ సంస్థ భూముల క్రయ విక్రయాలు నిర్వహిస్తోంది. దీంతో..టాలీవుడ్ ప్రముఖుల తరఫున కేదార్ ఆ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారని సినీ, పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. కేదార్ తొమ్మిది కంపెనీల్లో డైరెక్టర్ ? ఛైర్మన్ వంటి హోదాల్లో ఉన్నట్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి అందుతున్న సమాచారం.కేదార్ బాధ్యతలు తీసుకున్న మెజార్టీ కంపెనీలు కన్‌స్ట్రక్షన్,ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు సం బంధించినవే. పలువురు అగ్రహీరోలతో పాటు పొలిటికల్ లీడర్స్ సైతం భారీగా పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాదు సినీ ? రాజకీయ ప్రముఖులు కేదార్ ఆహ్వానం మేరకు దుబాయ్ వెళ్లేవారు. వారికి సంబంధించిన పెట్టుబడులు.. లెక్కలు మొత్తం కేదార్‌కు మాత్రమే తెలుసు. ఇప్పుడు కేదార్ మరణంతో పెట్టుబడి పెట్టిన సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతల్లోనూ గుబులు మొదలైంది. దుబాయ్‌లో తన కూతురితో కలిసి ఓ ఈవెంట్‌కు హాజరైన కేదార్.. ఈవెంట్ ముగిసిన తర్వాత తన గదిలోకి వెళ్లి నిద్రపోయారు.అలా నిద్రలోనే చనిపోయారు.దుబాయ్ పోలీసులు కేదార్ మృతిని అనుమానాస్పద మృతిగా కేసు ఫైల్ చేశారు. ఇప్పటివరకు ఆయనెలా చనిపోయాడన్నది దుబాయ్ పోలీసులు ప్రకటించలేదు. ఈలోపు తెలంగాణలో కేదార్ డెడ్‌పై రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. ఢిల్లీలో కేదార్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడం, మృతుడికి మాజీ మంత్రికి సంబంధం ఉందని ఆరోపించడంతో కేదార్ డెడ్ మిస్టరీపై రాజకీయంగా అతిపెద్ద సంచలనమైంది. అయితే సీఎం రేవంత్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. హత్యలు, మరణాలు అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారని.. దీనిపై ఎలాంటి విచారణకైనా సిద్ధమన్నారు కేటీఆర్.మరోవైపు మిస్టరీ మరణాలంటూ రేవంత్‌రెడ్డి తమపై కుట్ర చేస్తున్నారని?వివిధ కారణాలతో జరిగిన మరణాలను తమకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ లీడర్, ఎమ్మెల్సీ కవిత. మొత్తానికి కేదార్ మరణం రాజకీయ ప్రకంపనలకు వేదికైంది. అటు టాలీవుడ్‌లోనూ కలకలం సృష్టించింది. మరి కేదార్ మరణం సహజమా..? లేక ఏదైనా మిస్టరీ దాగుందా..? రాజకీయంగా వస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత..? అన్నది తేలాల్సి ఉంది.

# పుప్పాలగూడలో భవనంలో అగ్నిప్రమాదం పాప సహా ముగ్గురి మృతి





**నార్సింగి,ఫిబ్రవరి 28** నార్సింగి మండలం పుప్పాలగూడలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.రెండు అంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో మంటలు చెలరేగడంతో దట్టమైన పొగ వ్యాపించడంతో ఊపిరాడక ముగ్గురు మృతిచెందారు.తొలుత భవనంలో మంటలు చెలరేగిన విషయం తెలుసుకున్న లంగర్ హౌస్ అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.మొదటి అంతస్తులోని ఓ గదిలో చిక్కుకున్న ఇద్దరు మహిళలు,ఒక చిన్నారిని స్ట్రెచర్పై బయటకు తీసుకొచ్చారు.అపస్మారక స్థితిలో ఉన్నవారిని ఆస్పత్రికి తరలించారు.అయితే,వారి ఆరోగ్య పరిస్థితి విషమించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతులను సిజిరా(7), సహానా(40),జమీలా(70) గుర్తించారు అయితే,ఈ ప్రమాదం ఎలా జరిగింది.? మంటలు ఎందుకు వ్యాపించాయనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ప్రమాదం నుంచి మరో ఐదుగురిని కాపాడారు.భవనంలో మూడు గ్యాస్ సిలిండర్ల పేలుడుతో ప్రమాద తీవ్రత పెరిగింది.

## ఇసుక అక్రమ నిల్వలపై రెవెన్యూ అధికారుల దాడి

**30 ట్రాక్టర్ల ఇసుక సీజ్**



**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)**మందమర్రి మండలంలోని పులిమడుగు గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిలువ చేసిన సుమారు 30 ట్రాక్టర్ల ఇసుకను రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు.అక్రమంగా నిలువ చేసి ఇతరుల అవసరాలకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మండల తహశీల్దార్ సతీష్ ఆదేశాలతో మండల గిర్దవార్ (రెవెన్యూ ఇన్స్పెక్టర్) గణపతి పోలీసు సిబ్బందితో కలిసి అక్రమంగా డంపు చేసిన ఇసుకను స్వాధీనం చేసుకున్నారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (మార్చ్ 1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు) జిల్లావ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు..



**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం మాజీ మండల జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న అంటే ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతూ వారి కుటుంబాలకు అండగా నిలిచిన విజయ్ అన్నకు భగవంతుడు ఆశీస్సులు ఉండాలని నిరుపేదలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు సిద్ధరామ్ రెడ్డి,చల్మేటి నరేందర్,జాల పోచయ్య,గరుగుల సుధాకర్,జిపి స్వామి,గెరిగంటి,బాబు ఎల్లం,అమర్,తదితరులు పాల్గొన్నారు.

## నగరం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం ..



**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)**మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.గ్రామంలో అంటరానితనం,జోగిని వ్యవస్థ,రెండు గ్లాసుల పద్ధతి బాణామతి, మూఢనమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్,గ్రామ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ ఉస్సేన్,హెడ్ కానిస్టేబుల్ ఉస్సేన్ కానిస్టేబుల్ సోహెల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అనంతగిరి శివాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన పలువురికి సన్మానం





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయం ఎంతో ప్రసిద్ధి చెందిందని,మహా శివరాత్రి నాడు వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడమే ఇందుకు నిదర్శనమని ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మోంద్ర నరసింహ,బర్ల మల్లారెడ్డి, నారగూడెం మల్లారెడ్డి,లు అన్నారు. మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేసిన నేపథ్యంలో శుక్రవారం పలువురు ప్రముఖులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శివుని ఆజ్ఞతో ప్రతి సంవత్సరం భక్తులు పెరుగుతూ పోతున్నారని,ఈ సంవత్సరం మహా శివరాత్రి రోజు,రెండవ రోజు సుమారు 70 వేల వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాదాపుగా 60 వేల నుంచి 70 వేలపై చిలుకు భక్తులు హాజరు అయినట్టుగా అంచనా ఉందన్నారు. మహాశివరాత్రి ప్రశాంతంగా ఉత్సవ కార్యక్రమాలు విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయిలయ్య, అశోక్,మ్యాడం రామేశ్వరరావు, హరినాథ్,సన్నివేలి కృష్ణ, కొమురయ్య, బాలకృష్ణారెడ్డి,మేడం మధు,ఎల్ వెంకటేష్, విజయ్ కుమార్, సోమారం సురేందర్,మద్దూరు బాలసుబ్రమణ్యం తదితరులను సన్మానించారు.చిన్ననంత గిరి శివాలయానికి అధికారులు, డిసిపి రాజేంద్రనగర్ చింతమనేని శ్రీనివాస్,ఏసిపి శ్రీనివాస్, జోనల్ కమిషనర్ వెంకన్న,డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్,ట్రాఫిక్ పోలీసులు,ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ ఎడి వెంకటేష్ గౌడ్,ఏఈ సత్యనారాయణ,మెడికల్ ఆఫీసర్ రజినీకాంత్,శానిటేషన్ అధికారి కిషోర్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ వినాయక్,ప్రతి ఒక్కరికి చిన్న అనంతగిరి అత్తాపూర్ మహాశివరాత్రి వేడుకలకు సహకరించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు




**కామారెడ్డి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఎదుట ఇద్దరు మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరాలను సింధు శర్మ వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్, ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా హెూసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన సారీ బాలకృష్ణ లొంగిపోయినట్లు సింధు శర్మ తెలిపారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరిన ఈ ఇద్దరు ఆ పార్టీలో జరుగుతున్న అర్థం లేని హింస సిద్ధాంతాలేమి తదితర సంఘటనలు చూసి పార్టీపై ఉన్న భ్రమలు తొలగిపోయి వాస్తవాన్ని గ్రహించారని ఆమె అన్నారు.సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రజలకు దూరమై పతనం అంచున ఉందని అన్నారు.చత్తీస్గఢ్ లో జరుగుతున్న సంఘటనలను బట్టి అర్థం చేసుకోవచ్చని అన్నారు.చాలామంది మావోయిస్టులు మలేషియా సభ్యులు సానుభూతిపరులు పార్టీని వదిలేసి వేరే ప్రాంతానికి వెళ్ళిపోతున్నారన్నారు.అజ్ఞాతంలో ఐదుగురు మావోయిస్టులు కామారెడ్డి జిల్లా నుంచి ఐదుగురు మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు.గ్రామానికి చెందిన లోకేటి చంద్రారావు అలియాస్ పరకాల స్వామి అలియాస్ ప్రభాకర్ మాచారెడ్డి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎర్రగుళ్ల రవి అలియాస్ దినేష్ రోజువారి గ్రామానికి చెందిన లోకేటి రమేష్,లోకేటి లావణ్య అలియాస్ శాంతి అడ్లూరు, ఎల్లారెడ్డికి చెందిన లింగయ్య గారి వెంకట్ రెడ్డిలు అజ్ఞాతంలో ఉన్నట్లు తెలిపారు.వీరు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని ఆమె కోరారు.వీరు జనజీవన స్రవంతిలోకి వస్తే ప్రభుత్వ ప్రతిఫలాలు,పునరావసం జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో డిజిటలైజేషన్ కోర్టు ప్రారంభం





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** రాజేంద్రనగర్ కోర్టులో నూతనంగా డిజిటలైజేషన్ ఇనాగరేషన్ ఆఫ్ ప్రిన్సిపల్ సీనియర్ 2 సివిల్ జడ్జెస్ కోర్టు,1 అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జెస్ కోర్ట్ అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ పాల్ డిజిటలైజేషన్ ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ పాల్ మాట్లాడుతూ. వందశాతం కేసుల పరిష్కారం దిశగా న్యాయవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నదన్నారు.ఆ దిశగా కోర్టులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ టెక్నాలజీని అందిస్తున్నామని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.ఇకపై కోర్టుల సముదాయంలో కోర్టులో కేసులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే అవకాశం ఉందని అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... సమన్వయంతో పనిచేస్తూ న్యాయం కోసం వచ్చే ప్రజలకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఆంజనేయులు,సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, జూనియర్ సిబిల్ జడ్జిలు నీలమ, రాజేంద్ర నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలంవెంకటరెడ్డి ,శ్రీధర్ రెడ్డి కృష్ణ, భానుప్రియ,సీనియర్ న్యాయవాదులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ హైస్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ డే సంబరాలు..




**నిజాంపేట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి.వి.రామన్ జన్మదిన సందర్భంగా సైన్స్ టీచర్లు అర్జున్,కుమారస్వామి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వివిధ రకాల భౌతిక రసాయన శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగాల ప్రదర్శనతో పాటు విద్యార్థులు పలు రకాలైన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సైన్స్ అంటేనే తెలుసుకోవడం అని మన జీవితాలతో సైన్స్ ప్రతినిత్యం ముడిపడి ఉందని,విద్యార్థులు కూడా సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని బాల సైంటిస్టుగా తయారవ్వాలని ఆకాంక్షించారు.సివి రామన్ సేవలను విద్యార్థులు ఉపన్యాస రూపంలో చక్కగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి, ఉపాధ్యాయులుఈశ్వరయ్య, నరేష్,చంద్రకాంత్,షాదుల్ లు పాల్గొన్నారు.

## చందాయిపేటలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**చేగుంట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)**మెదక్ జిల్లా చేగుంట మండలం నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జన్మదినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా సైన్స్ డే నిర్వహించారు.చందాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్లను ప్రధానోపాధ్యాయులు కిషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి బాలల్లో ఎంతో విజ్ఞానం దాగి ఉందని,వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని,ఇప్పుడు ప్రతీది ఇది ఎలా వచ్చింది?ఏ విధంగా పనిచేస్తుంది అనే ఆలోచనలతో జీవించే వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు అని అన్నారు.విద్యార్థులు తరగతి గదిలో చదువుకున్నపుస్తకాలు,విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో విద్యార్థుల నేర్చుకుంటారన్నారు.విద్యార్థిని,విద్యార్థులు 280 సైన్స్ ఎగ్జిబిట్లను పాఠశాలలో ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, సౌజన్య,నర్సిములు,విఠల్ రెడ్డి, సిద్దిరాములు, స్వప్న, సలీం, శ్రీనివాస్, బంగారయ్య, వీణ, రాములు,గిరిధర్,అజిత తదితరులు పాల్గొన్నారు.

## చేగుంటలో ఘనంగా టైలర్ల డే



**చేగుంట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల పట్టణ కేంద్రంలో ఉన్న టైలర్ల షాప్ యజమానులు అందరూ కలిసి టైలర్స్ డే సందర్భంగా చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,ప్రముఖ సంఘ సేవకులు పరంజ్యోతి ఆధ్వర్యంలో అందరూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం గాంధీ చౌరస్తా వద్ద విగ్రహానికి పూల మాలలు వేసి,కేక్ కట్ చేసి టైలర్స్ డేను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీశైలం, శ్రీనివాస్, సాయిబాబా, ముత్యాలు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



**చేగుంట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సైన్స్ డే సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు తమ ప్రతిభతో విజ్ఞాన శాస్త్రంనకు సంబంధించిన పలు కార్యక్రమాలలో పాల్గొని ఉత్సాహంగా వాటిని ప్రదర్శించారు.ఈ సైన్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థిని,విధార్థులు వివిధ నమూనాలను తయారుచేసి పాఠశాల ఆవరణలో ప్రదర్శించి తల్లితండ్రులకు వివరించారు.విద్యార్థులే శాస్త్రవేత్తలై వర్కింగ్ మోడల్స్ ను తయారు చేశారు.ఈ విధమైన కార్యక్రమం చేపట్టడం ద్వారా విద్యార్థులలో విజ్ఞాన నైపుణ్యత పెరిగి వారిలో సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందని పాఠశాల డైరెక్టర్ రేణుక లింగమూర్తి తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వివేక్ వర్ధన్,పిఈటి బాలరాజ్,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను పరమర్శించిన మాజీమంత్రి హరీష్ రావు,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...



**కొల్చారం,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** గుండె శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి మాజీమంత్రి హరీష్ రావు,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే మాణిక్ రావు,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ లు పరామర్శించారు.ఈ సందర్భంగా మదన్ రెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి..






**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ..**
**ఇంటర్ పరీక్షల కోసం 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు..**
**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి..**
**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి..**
**ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించిన**
**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి28(సూర్యరేఖ):** జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్‌లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండ వద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని,ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ మునిసిపల్, పోస్టల్, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం ఆస్తి పన్ను పరిష్కారం కోసం ఏర్పాట్లు..

**ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు**



**ఉప్పల్,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** ఆస్తి పన్ను పరిష్కారం కోసం మార్చి నెల ప్రతి శనివారం సర్కి ల్ కార్యాలయంలో పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్న ట్లు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనే యులు ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి నెల 1, 8, 15, 22, 29 తదితర తేదీల శనివారాల్లో కార్యాలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆస్తి పన్నుకు సంబంధించిన సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు పరిష్కారానికి వీలు కల్పించి నట్లు ఆయన తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్,హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, డివిజన్ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సర్వసాధారణం..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కొల్చారం,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం పదవి విరమణ పొందారు.జిల్లా కలెక్టర్ కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ,అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు.విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు, ఉత్తమ సేవలు అందించారని తెలిపారు.సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణంలో ఏవీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణ కు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు.రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. డిపిఆర్ ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ...కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు.29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు.జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ ఆలయంలో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు,జెట్టా కిషోర్,పిల్లి నాగరాజు,అన్న బాలకృష్ణ బాషపల్లి నిరంజన్ చారి, నవీన్ ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ విషన్ సేవలు అభినందనీయం





**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** ఎన్నో యేండ్ల నుండి వరల్డ్ విషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం మౌలాలి హౌసింగ్ బోర్డు డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వరల్డ్ విషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ... పేద వారికి అండగా నిలుస్తూ వరల్డ్ విషన్ చేస్తున్న సేవలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.ఆరోగ్య పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన సూచించారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి,సిసిఎస్ ప్రతినిధి పద్మా రెడ్డి,శ్యామ్ సన్,ఎన్జీవో శ్యామల దేవి,రన్ అస్,బీవీ.కృష్ణానరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ తో కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి 28(సూర్యరేఖ)** నాచారం డివిజన్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల విషయమై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని శుక్రవారం కలిసి చర్చించడం జరిగింది. ప్రధానంగా సుమారు కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నాచారం గ్రామంలో నిర్మించిన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో ప్రారంభించలేదని,కాబట్టి తక్షణమే లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అలాగే నాచారం డివిజన్లో 4 ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.హెచ్ఎంటి నగర్ చెరువు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలు అలాగే చెత్తను తొలగించాలని కోరడం జరిగింది.పలు విషయాలపై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది.అన్నిటికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారాస పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం..






**ఉప్పల్,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా విద్యార్తులకు క్విజ్, సైన్స్ రంగోలి, జిజ్ఞాస ప్రాజెక్టులు వివిధ విభాగాలలో పిల్లలు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింప చేసి అందులో ఉన్నత స్థాయి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు అందజేశారు.మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు బహుమతులు వారి భవిష్యత్తుకు బాటలు వేసే పోటీ పరీక్షలకు సంభందించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ సర్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సర్,వైస్ ప్రిన్సిపాల్ డా.రవి ప్రసాద్, కన్వీనర్ బౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.శ్రీనివాస్ రావు, అకడమిక్ కో-ఆర్డినేటర్ గీతా,కంప్యూటర్ విభాగం డా.యమున,రాజనీతి శాస్త్ర విభాగం డా. రాజశ్రీ,డా. తిరుపత య్య,సత్యనారాయణ,విజయ్ కుమార్,అధ్యాపకులకు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కార్పొరేట్ కు బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం..




**మందమర్రి,ఫిబ్రవరి 28(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని కేకే గ్రూప్ ఎజెంట్ గా విధులు నిర్వహించి పదోన్నతిపై కొత్తగూడెం కార్పొరేట్ కు బదిలీపై వెళుతున్న రామదాసును ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి.దేవేందర్, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడంతో పాటు,స్థాన చలనం అనివార్యమని అన్నారు.విధి నిర్వహణలో ఏరియాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్,జనరల్ మేనేజర్ కార్యాలయం,అన్ని గనులు, డిపార్ట్మెంట్ల హెచ్ఓడిలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ లో ఘనంగా "మేరు టైలర్స్ డే" వేడుకలు..







**మేరు కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి..**
**సీనియర్ కాంగ్రెస్ నేత వెంకటేష్**

**ఉప్పల్,ఫిబ్రవరి 28( సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు వెన్ను రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మేరు "టైలర్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు.వినాయక టైలర్స్ వద్ద నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర మేరు సంఘం ట్రస్టు ఛైర్మన్ పొడిశెట్టి నరసింగరావు ముఖ్య అతిథిగా విచ్చేసి కుట్టు మిషన్ కు పూజలు నిర్వహించారు.మేరు సంఘం పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ...మేరు కులస్తులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,రాష్ట్ర మేరు సంఘం నాయకులు కె.వెంకటేష్ మాట్లాడుతూ...మేరు కార్పోరేషన్ ను త్వరగా ఏర్పాటు చేసి వంద కోట్లు రూపాయలు కార్పోరేషన్ ఇచ్చి మేరు కులస్తులను ఆదుకోవాలని అన్నారు.మేరు కుట్టు పని చేసుకునే వారికి ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని,టైలర్ షాపులకు ఉచితంగా కరెంటును సరఫరా చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో మేరు కులస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.మేరు కుట్టు పని చేసుకునే వారికి పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం హాడ్ హక్ కమిటీ కన్వీనర్ అడపా వెంకటేశ్వరరావు,రాష్ట్ర మేరు సంఘం నాయకులు కీర్తీ రాజ్ గోపాల్,దీకొండ నరసింగరావు, ఎస్.బి.సంగే వార్, చిలుకానగర్ డివిజన్ మేరు సంఘం నాయకులు ఓడపల్లి ఉపేందర్,నందగిరి రాజు,దీకొండ భాస్కర్,సింగ్ మధు, మేరు, చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆగంరెడ్డి,సీనియర్ నాయకులు ఎన్.మహేందర్,కొంపల్లి బాలరాజ్,మేరు యువకులు,మేరు కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి..

**వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలి..**

**బెల్లంపల్లిఫిబ్రవరి 28 (సూర్యరేఖ)**ఎంసిపిఆర్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంసిపియు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ.మురళికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బీఆర్ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి,మీకు ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు.అందుకోసం ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. ప్రజలకు అరచేతుల వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి బీఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారు. ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ అవినీతి విఆర్ఎస్ లు తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమైన కారణం అవుతున్నది.ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను




తక్షణమే అమలు చేయాలి,వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కిటాయించాలని డిమాండ్ చేశారు.హామీల అమలకు కావలసిన నిధుల సేకరణకు 100 కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ టాక్స్ ని అమలు చేయాలని,బడ్జెట్లో విద్య,వైద్య, మహిళ,యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు.గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో ఉన్న పేద ప్రజలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలి, వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వ భూములను చట్టంలో ఉన్న వసుగులు ఆసరాగా చేసుకుని, రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దుచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలి.ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు చేయాలని తెలిపారు.మిర్చి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో బోనస్ ప్రకటించి కొనుగోలు చేసి మిర్చి రైతాంగాన్ని పసుపు రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాలి,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.4వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలి, శాసనసభ చట్ట సభల్లో బీసీలకు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని తెలిపారు.విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయమని, అసెంబ్లీలో తీర్మానించాలి రానున్న బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి,ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి,ప్రైవేట్ విద్యా రంగాన్ని రద్దు చేయుటకుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకుపోవాలి సూచించారు.ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే మీరే బాధ్యులు అవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరెపల్లి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో విజ్ఞాన ప్రదర్శన..





**ముఖ్యఅతిథిగా ఏజీఎం టి.సతీష్**

**వనస్థలిపురం,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** వనస్థలిపురం శాఖ శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ విలియం,దిల్ సుఖ్ నగర్ జోన్ ఏ.జీ.ఎం. టి.సతీష్,ఆర్.ఐ.లు వెంకట్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ జితేందర్,ప్రైమరీ అకాడమిక్ కో-ఆర్డినేటర్ కామేశ్వరి,ప్రీ ప్రైమరీ అకాడమిక్ కో-ఆర్డినేటర్ ప్రీతి విచ్చేశారు.ఏ.జీ.ఎం. సతీష్ మాట్లాడుతూ...విద్యార్థులు అద్భుతంగా చేసిన వివిధ రకాల విజ్ఞాన నమూనాలను తిలకించి శాస్త్రవేత్తలు కనుగొన్న పరికరాల ఫార్ములాల నమూనాలను కళ్లకు కట్టినట్టుగా తయారుచేసి ప్రదర్శించారు.శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను నైపుణ్యం సాధించాలని, విద్యార్థులు క్రమ శిక్షణ సమయపాలన పాటించినప్పుడే తమ గోల్స్ సాధించగలుగుతారని తెలిపారు.భవిష్యత్ తరాల సైంటిస్టులని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను తయారు చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను చూసి ప్రపంచాన్ని అరచేతిలో చూపించారని విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు అంతర్లీనంగా దాగివున్న సృజనాత్మకతను ప్రదర్శించి నమూనాలను తయారు చేశారని కొనియాడారు. అద్భుతమైన నమూనాలకు బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,అకాడమిక్ డీన్. మహేష్ ,ఏ.ఓ. మల్లేష్ ,సి.బ్యాచ్ ఇంచార్జ్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ దుర్గ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మంజీరా విద్యాలయంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..








**రామాయంపేట,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో మంజీరా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నోబెల్ బహుమతి అందుకున్న సర్ సివి రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మండల విద్యాదికారి శ్రీనివాస్,జిల్లా సైన్స్ అధికారి రాజీరెడ్డి,లు సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటి బాలలలో ఎంతో విజ్ఞానం దాగి ఉందని,వీరే రేపు కాబోయే శాస్త్రవేత్తలని, ఇప్పుడు ప్రతిది ఎలా వచ్చింది.ఏ విధంగా పనిచేస్తుంది అనేటువంటి ఆలోచనలతో జీవించేటటువంటి వారు రేపు కాబోయే శాస్త్రవేత్తలు తరగతి గది పుస్తకాలలో చదువుకున్నటువంటి విషయాలను నిత్య జీవితంలో ఏ విధంగా ఉపయోగించాలో నేర్చుకుంటారని అన్నారు. పాఠశాల విద్యార్థులు 280 సైన్స్ ఎగ్జిబిషన్లను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు.ఇందులో భాగంగా ఏఎల్ రోబో చంద్రయాన్ 3 చంద్రమండలం,ఎర్త్ క్వేక్ అలారం ఫైర్ ఇంజన్,హైడ్రాలిక్ కార్,చేనేత పనివారు బీడీ కార్మికులు దారమును చేతితో చుట్టడానికి బదులుగా హైడ్రాలిక్ మిషన్ ద్వారా చుట్టడం చూపరులను ఆకట్టుకుందని అన్నారు. టాకింగ్ రోబో,డయాలసిస్ సిస్టం,డిఎన్ఏ పరీక్ష మైక్రోస్కోప్ పరీక్ష హ్యాండ్ వాష్,రాకెట్ లాంచర్, డయాలసిస్ చేసే విధానం,కత్తిరించే మిషన్లు,రైలు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ సిగ్నల్స్,పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించే ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ... సైన్స్ గురించి వివరించారు.ఎప్పుడు ఎక్కడ ఎలా అనే ప్రశ్నలతో అనేక విషయాలు తెలుసుకోవచ్చని గాలి నీరు,నిప్పు ఇవి లేనిదే మానవ మనుగడ లేదని,ఇవి కాలుష్యం లేకుండా చూసుకోవాలని,ప్లాస్టిక్ ను నివారించాలని చెప్పడం జరిగింది.అదేవిధంగా కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మాట్లాడుతూ. మంజీరా పాఠశాలలో ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల యొక్క ఆలోచనలు రేకెత్తించడం కోసం వారిలో ఎంతోమంది బాల శాస్త్రవేత్తలు ఉన్నారని,వారే రేపటి తరాలలో ఎన్నో ఆవిష్కరణలు చేసి గొప్పవారవుతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మండల ఎంఈఓ శ్రీనివాస్,పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, వాసవి ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,ఉపాధ్యాయులు సుధాకర్,శ్రీశైలం,సాగరిక రమ్య,శ్రీనీత,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం రెండవ బేడ నూతన కార్యవర్గం ఎన్నిక..





**రామయంపేట,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** రామయంపేట పట్టణంలోని శ్రీ చిత్తారమ్మ దేవాలయంలో సగర సంఘం రెండో బేడ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా మర్కు అజేష్ సగర, ఉపాధ్యక్షులుగా మాసాయిపేట చంద్రం సగర,ప్రధాన కార్యదర్శిగా మర్కు శ్రీకాంత్ సగర,సహాయ కార్యదర్శిగా దోమకొండ కిషోర్ సగర,కోశాధికారిగా రేవెల్లి వినయ్ సగర,లను ఏకగ్రీవంగా సగర సంఘం రెండో బేడ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాకు సంఘం బాధ్యతలను అప్పగించి నందుకు మేము ఎల్లవేళలా సంఘానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మాకు ఈ బాధ్యతలు అప్పగించి నందుకు సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యాలను అధిగమించేందుకు సమిష్టిగా కృషి చెయ్యాలి..

**ఏరియాలో 95 శాతం బొగ్గు ఉత్పత్తి..**

**ఏరియా జి.దేవేందర్**




**మందమర్రి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ).**మందమర్రి ఏరియాలో ఫిబ్రవరి మాసంలో వార్షిక బొగ్గు ఉత్పత్తి 77 శాతం సాధించడం జరిగిందని, వార్షిక సంవత్సరం ముగింపుకు మరో నెల రోజుల గడువు మిగిలి ఉందని,మిగిలిన నెల రోజుల్లో 100 శాతం బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు కార్మికులు,అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు.శుక్రవారం జిఎం కాన్ఫరెన్స్ హాల్లో జిఎం అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫిబ్రవరి మాసంలో సాధించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను వెల్లడించారు.ఏరియాలోని కేకే 5 గని 110 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించగా, కాసిపేట 2 గనిలో 75,కాసిపేట గనిలో 63, శాంతిఖనిలో 28,కేకే ఓసీపిలో 72 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. ఏరియాలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో వెనుకబడి ఉన్నామని,సమిష్టిగా కృషి చేసి వార్షిక లక్ష్యాలను అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఏరియాలోని కేకే 5 గని కార్మికులు 110 శాతం ఉత్పత్తి సాధించిన కార్మికులను ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తిని మిగతా గని కార్మికులకు ఆదర్శంగా తీసుకొని మెరుగైన ఉత్పత్తి సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం.విజయ్ ప్రసాద్,డీజీఎం ఐఈడి రాజన్న,సివిల్ ఎస్ఈ రాము నాయక్, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ మైత్రేయ బందు,డివై పిఎం ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్ష చట్ట వ్యతిరేకం..

**స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ..**

**డి.ఎం.అండ్ హెచ్.ఓ.డా.అన్న ప్రసన్న కుమారి**




**పెద్దపల్లి బ్యూరో,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ క్రింద తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ,గర్బస్థ లింగ నిర్ధారణ చట్టం -1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ...కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ టీం ద్వారా తనకి చేస్తామని తెలిపారు.స్పెషల్ టీంలో గైనకాలజిస్ట్ ప్రోగ్రాం అధికారి మహిళా తహసిల్దార్, మహిళా పోలీస్ అధికారి,సఖి కన్సల్టెంట్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని అన్నారు.గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ,పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి,చేయించుకున్న వారికి,అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష,పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,ధరల పట్టిక,సరైనా రికార్డుల నిర్వహణ ఉండాలని,ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్య నేరమని,ఇచ్చట పుట్టబోయే బిడ్డ ఆడ మగ అని చెప్పకూడదని,బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు.జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం. హెచ్.ఓ అన్నారు.అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని,డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్,పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి.వాణిశ్రీ,సంబంధించిన అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలపై పరిశోధనలు ముమ్మరం..





**కూరగాయల్లో హైబ్రిడ్ రకాల రూపకల్పన,విత్తన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి..**
**మార్కెట్ ఇంటలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు గిట్టుబాటు అయ్యేలా చర్యలు..**
**ప్రతి 50 కిలోమీటర్ల పరిధిలో మార్కెటింగ్ వ్యవస్థ ఉంటే, గిట్టుబాట్లు ధరలు లభిస్తాయి..**
**పరిశోధన,విస్తరణ మండలి సమావేశంలో ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి**

**ములుగు,ఫిబ్రవరి 28** రైతులకు ఉద్యాన రంగం మరింత ఉపయోగపడేందుకు పంటల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశోధించాల్సిన అవసరం ఉందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి అన్నారు.ములుగు లోని వర్సిటీ ప్రధాన కేంద్రంలో నిర్వహించిన యూనివర్సిటీ మొట్టమొదటి పరిశోధన,విస్తరణ మండలి సమావేశానికి ఆయన చైర్మన్గా అధ్యక్షత వహిస్తూ మాట్లాడారు.క్షేత్రస్థాయిలో రైతులకు ఎదురవుతున్న అంశాలపై సాంకేతికంగా పరిశోధనలు చేయాలని,ఆ సలహాలు, సూచనలు రైతులకు చేరినప్పుడే శాస్త్రవేత్తగా సంతోషంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కూరగాయల్లో హైబ్రిడ్ రకాల రూపకల్పన,విత్తన ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు.పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు ఉద్యాన, వ్యవసాయ పంటలు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాష్ట్రం లో పండే అన్ని రకాల కూరగాయలకు సంబంధించి మార్కెట్ ఇంటలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ధరలు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా లోతైన పరిశోధన సాంకేతికత, సాంకేతికతలను ముమ్మరం చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామం తమకు అవసరమైన కూరగాయల్లో స్వయం సమృద్ధిని సాధించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.ప్రతి 50 కిలోమీటర్ల పరిధిలో మార్కెటింగ్ వ్యవస్థ ఉంటే, గిట్టుబాట్లు ధరలు లభిస్తాయని, రవాణా ఖర్చులు కచ్చితంగా తగ్గుతాయని డాక్టర్ రాజిరెడ్డి అన్నారు. ఇటీవల వస్తున్న ఆధునిక సాంకేతిక సౌర పలకాల కింద సాగు,కృత్రిమ మేధస్సు ఆధారిత సాగు ఇంటి అంశాలపై దృష్టి సారిస్తున్నట్టు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వార్షిక రిపోర్ట్ ను వైస్ ఛాన్సర్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింతల వెంకటరెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి,నాగరత్నం నాయుడు,రామారావు, జయపాల్ రెడ్డి,అనిల్ ఏపూరి,వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఏ.భగవాన్, డీన్ డాక్టర్ రాజశేఖర్,పరిశోధన సంచాలకులు డాక్టర్ విజయ, శాస్త్రవేత్తలు,కళాశాల ప్రిన్సిపల్లు,డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా టైలర్స్ దినోత్సవం..



**మందమర్రి,ఫిబ్రవరి 28(సూర్యరేఖ)**టైలర్స్ డే ను పురస్కరించుకొని పట్టణ మేరు సంఘం ఆద్వర్యంలో మార్కెట్ హనుమాన్ ఆలయంలో వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ వ్యాపార వర్తక సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్,మార్కెట్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంద తిరుమల్ రెడ్డి,గంప ఆంజనేయులు పాల్గొని కులసంఘం, వ్యాపారస్తులతో కలిసి మేరు కుల దైవం శంకర దాసమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కేకు కట్ చేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ...దర్జీ లేని సమాజాన్ని ఊహించలేమని అన్నారు. శరీరాన్ని అందంగా తీర్చిదిద్దే బట్టలు,ఆడంబరమైన దుస్తులు డాంబికతను సూచించడంతోపాటు వ్యక్తి సంస్కారాన్ని తెలియజేస్తాయని,తమ నేర్పరితనంతో దుస్తులు కుట్టడంలో మేదర్లదీ కీలక పాత్ర అని ప్రశంసించారు.మేరు కులస్తులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని కోరారు.అనంతరం మేరు సంఘం నాయకులు రాయబారపు వెంకన్న, రాయబారపు జనార్ధన్,లు మాట్లాడుతూ... దుస్తులతో మనిషి హుందాతనాన్ని తీసుకువస్తున్న దర్జీల బతుకుల్లో మాత్రం దర్జా మాయమవుతుందని, రెడీమేడ్ దుస్తుల రాకతో ఉపాధి కరువైందని, కులవృత్తినే నమ్ముకున్న వారి పరిస్థితి దయనీయంగా మారిందని దర్జీలు దర్జాగా బ్రతికే రోజులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దర్జీ వృత్తిని నమ్ముకున్న వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,టైలర్ షాపులకు ఉచిత విద్యుత్తు,కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీపై రుణాలు అందించి దర్జీ వృత్తిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేరు సంఘం ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రవీందర్,పట్టణ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్,గట్ల సారంగపాణి,కోశాధికారి సూర్యనారాయణ,కర్నె వెంకన్న,గంగాధర్,లక్ష్మణ్, రవి, సుజిత్,రాము,సూర్య ప్రకాష్,సత్యనారాయణ, శ్రీనివాస్, రాజీనా, రాజు, కుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డు చేసుకున్న సగరులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు..





**రామాయంపేట, ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం అప్పాజీపల్లి గ్రామంలో 70 మంది సగరులకు మెదక్ జిల్లా సగరసంగం అధ్యక్షులు సందిల సాయిలు సగర, ఆధ్వర్యంలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించడం జరిగింది. ఇందులో భాగంగా లేబర్ ఇన్సూరె న్స్ చేసుకున్న వారికి అప్పాజీపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్యం శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 70 మంది సగరులకు ఆరోగ్య పరీక్షలు చేయించారు.అదే విధంగా జిల్లాలోని ప్రతి సగరుడు ప్రతి ఒక్కరూ లేబర్ కార్డులు చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ అవకాశాన్ని సగరులు ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు సందిల సాయిలు సగర,జిల్లా ఉపాధ్యక్షులు దన్నారం అడివయ్య,అప్పాజీ పల్లి గ్రామ అధ్యక్షులు శంకురి సాయిలు, మండల యూత్ అధ్యక్షులు మర్కు సాయిలు సగర,గ్రామ సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరకు వచ్చిన భక్తుడు అదృశ్యం..



**కొల్చారం,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** జహీరాబాద్ బాగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేర్ల పెంటయ్య 42 శివరాత్రి పండగకు ఏడుపాయల నవరాత్రుల ఉత్సవాలకు ఇంటి నుండి జాతరకు వచ్చారు.తర్వాత ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, తెలిసిన వారు వద్ద వెతకగా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.యువకుని వయసు 42 సంవత్సరాలు ఉంటుందని భార్య లక్ష్మి,తమ్ముడు తుల్జారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వెల్లడించారు.పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే 7032423857.9346153018 ఈ నెంబర్లకు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## పదవి విరమణ పొందిన టీబీజీకేఎస్ నాయకునికి ఘనంగా సన్మానం



**మందమర్రి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని కాసీపేట గనిలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన టీబీజీకేస్ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓడ్నాల రాజన్న దంపతులను టీబీజీకేఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం గనిపై నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బెల్లంపల్లి మాజి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మలిదశ తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో ఒడ్నాల రాజన్న క్రియాశీల పాత్ర పోషించారని,ఆయన సేవలను కొనియాడారు.కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండే రాజన్నను పలువురు కార్మికులు నాయకులు ఆదర్శంగా తీసుకొని కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్,సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ,ఓ. రాజశేఖర్,సెంట్రల్ నాయకులు సీహెచ్. వెంకటరమణ,నాయకులు ఇప్ప సమ్మయ్య, వీరారెడ్డి,సీపెల్లి రాజలింగు,బెల్లం అశోక్,బైరి శంకర్, అఫ్జలుద్దీన్, కొప్పు శ్రీనివాస్,తిరుపతి,బెల్లం అరుణ్, రంజిత్,అందే శ్రీకాంత్, రాముసూరి రాజేష్,పాణి ప్రతాప్,సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం



**మందమర్రి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని,శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అన్నారు.శుక్రవారం ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో నిర్వహించిన జిఎం కార్యాలయంలో అసిస్టెంట్ సూపర్డెంట్ అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ముప్పిరి మధుసూదన్ రావు సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. సింగరేణిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ,వయోభారం రిత్యా ప్రతి వ్యక్తికి పదవి విరమణ తప్పనిసరి అని ఆయన అన్నారు.అధికారిగా సంస్థకు అందించిన సేవలను ఆయన కొనియాడారు.పదవి విరమణ పొందిన అధికారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా కుటుంబ సభ్యులతో గడపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిఎం కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడిలు, కార్యాలయ సిబ్బంది తో పాటు పలు యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లోని భారతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్)లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు..





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** వికసిత భారత్ నిర్మాణంలో భారత యువతను విజ్ఞాన రంగంలో వినూత్న ఆవిష్కరణలను సాధించే దిశగా ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో రాజేంద్రనగర్ లో గల బారతీయ "వరి పరిశోధనా సంస్థ"లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవంను నిర్వహించారు.నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ (ఎన్ఏఏఎస్),హైదరాబాద్ చాప్టర్,లు సంయుక్తంగా ఈ సైన్స్ డేను నిర్వహించారు. శాస్త్రీయ ఆవిష్కరణలు ప్రపంచంలో తీసుకు వచ్చిన విప్లవాత్మక మార్పులు గుర్తు చేసుకుంటూ మెరుగైన భవిష్యత్తు కోసం తదుపరి తరాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎనిమిది పాఠశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.భారతీయ వరి పరిశోధన సంస్థ రూపొందించిన వరి రకాలు,డ్రోన్ టెక్నాలజీ,వరిలో పురుగు,చీడ పీడల నిర్వహణ, ఆధారిత నీటి,ఎరువు యాజమాన్యం వంటి టెక్నాలజీలను శాస్త్రవేత్తలు, విద్యార్థులుకు వివరించారు.డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం.సుందరం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకోవడానికి గల కారణాన్ని రామన్ ఎఫెక్ట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి రూరల్ రైస్ అగ్రిసరీ వ్యవస్థాపకుడు,ఇన్నోవేటర్ మిస్టర్ అశోక్ గౌర్రె, ఇనిస్టి ట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ ఇంటర్డిసిప్లినరీ రీసెర్చ్ అండ్ ప్రొడక్ట్ డెవలప్మెంట్ సీఈఓఎస్ మౌనిక అతిథులుగా విచ్చేసి,వారి ప్రయాణాన్ని, శాస్త్ర ఆవిష్కరణల ప్రపంచంలోని విలువైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు,ఇది యువ మేధావులకు గొప్ప ప్రేరణగా నిలిచింది.ఈ సందర్భంగా పోస్టర్ ప్రెజెంటేషన్,క్విజ్ పోటీలు నిర్వహించబడ్డాయి.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు.డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం.సుందరం విజేతలకు, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు సర్టిఫికేట్లు అందజేశారు.



# విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి





## సీఐ వెంకటరాజా గౌడ్ తాహసిల్దార్ రజనీకుమారి

**రామయంపేట,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువులు ఒక కీలక దశ అని, ఇంటర్మీడియట్ లోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని,ఒక మంచి ఆలోచనతో పునాదులు వేసుకోవాలని రామాయంపేట సిఐ వెంకట రాజాగౌడ్,రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి,లు అన్నారు.శుక్రవారం రామాయంపేటలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన స్నేహ విద్యాసంస్థల 3వ వార్షికోత్సవంలో వారు ముఖ్యఅతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని ఇంటర్మీడియట్ లో విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని,తద్వారా విద్య నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని అన్నారు. తల్లిదండ్రులు ఖచ్చితముగా విద్యార్థులకు బీటెక్ లో మంచి ఉత్తీర్ణత సాధించేవరకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు.అప్పుడే విద్యార్థులు తమ భవిష్యత్తుపై పట్టు సాధిస్తారని అన్నారు.సీఐ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ.. మొబైల్ వాడకం ద్వారా విద్యార్థులకు మంచి చెడు రెండు లాభాలు ఉంటాయని,కానీ విద్యార్థులు మంచిని గ్రహించి చెడును వదిలేయాలన్నారు. అలాగే విద్యార్థుల ముంగిట మంచి రహదారి,ముళ్ల రహదారి రెండు ఉంటాయని,మంచి రహదారిని ఎన్నుకున్న జీవితం ప్రాథమిక దశలో సాఫీగా సాగిపోతుంది.కానీ అంతిమ దశలో కష్టపడాల్సిస్తుందని అన్నారు.అలాగే ముళ్ల రహదారిని ఎన్నుకున్న విద్యార్థులు కష్టపడి చదువుకొని పైకొచ్చి తద్వారా తమ అంతిమ దశలో మంచి ఉద్యోగాన్ని సంపాదించి తల్లిదండ్రులకు పేరు తెస్తారని అన్నారు.తల్లిదండ్రులకు గురువులకు సమాజంలో మంచి పేరు రావాలంటే విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ కీలకమని,ఇంటర్మీడియట్ లో మంచిగా కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించి ఒక డాక్టర్, ఒక ఇంజనీర్,ఒక పోలీస్ ఆఫీసర్ కావాలని విద్యార్థులకు సూచించారు.స్థానిక తహసిల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ విద్యార్థులు కష్టపడి చదువుకొని,తమను కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచి జీవితాన్ని ఇవ్వాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో స్నేహ విద్య సంస్థల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్ సిఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి





**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్**

**గోదావరిఖని,పెద్దపల్లి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** రామగుండంలోని ఆర్ఎఫ్ సిఎల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ఎఫ్ సిఎల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు నేలకంటి రాము ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఆర్ఎఫ్ సిఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ. ఆర్ఎఫ్ సిఎల్ కాంట్రాక్టు కార్మికులకు అండగా ఉంటానని,మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని,ఢిల్లీలో ఉన్న ఆర్ఎఫ్ సిఎల్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్,హోటల్ శంకర్, మల్లేష్,రమేష్ రెడ్డి,ఎరుకల అంజి,దాత శ్రీనివాస్, దూస రాజేష్,జనగామ శ్రీనాథ్,సొల్లు కుమార్, శ్రీనివాస్, తరుణ్, మరి కుమారస్వామి,శ్రీనివాస్ ఆనంద్, జస్వంత్, బిక్షపతి, ఫిరోజ్ లతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# నేతకాని మహర్ కులానికి న్యాయం చెయ్యండి

**మాల, నేతకాని కులానికి సంబంధం వద్దు**

**ఎస్సి వర్గీకరణ ఏకసభ్య కమీషన్ కు వినతి**

**జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు నేతకాని**

**మందమర్రి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** సామాజికంగా విద్యా, ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ రంగాలలో వెనకబడిన నేతకాని మహర్ కులానికి న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ కు నేతకాని మహర్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు నేతకాని వినతిపత్రం అందజేశారు.నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు హైదరాబాద్ బూర్గుల రామకృష్ణరావు భవన్ లో శుక్రవారం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ డా.షమీమ్ అక్తర్ కు నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ...మాల కులానికి, నేతకాని కులానికి సంబంధం లేదని అన్నారు.ఎస్సీ వర్గీకరణలో గ్రూప్ 1, 2, 3కి బదులుగా ఎ,బి,సి,డిలను ఏర్పాటు చేసి నేతకాని,మహర్ ను గ్రూప్ సిలో ఉంచి,మాల మరికొన్ని అభివృద్ధి చెందిన కులాలను గ్రూపు డిలో చేర్చాలని డా.షమీమ్ అక్తర్ ప్రభుత్వానికి ఇచ్చిన వర్గీకరణ నివేదికలో మాలసాలె,నేతకానీలను గ్రూపు-3 లో చేర్చడం కాక, మాలసాలె తెలంగాణ రాష్ట్రంలో లేదని,మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ఉంటుంది.కాని నేతకాని కులం 1,33,072 జనాభా కలిగి మాల,మాదిగల తరువాత 3వ స్థానంలో ఉన్న అతిపెద్ద దళిత కులం నేతకాని కులం అన్నారు. నేతకానీలు ఆసిఫాబాద్,కాగజనగర్,ఆదిలాబాద్ ప్రాంతాలలో మహర్ లుగా సర్టిఫికెట్స్ కలిగి 31,938 జనసంఖ్యతో ఉన్నారని తెలియజేసారు.నేతకాని కులానికి ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేయాలనీ, అంతేకాక గ్రూపు బిలో ఉండి 4వ స్థానంలో 1,11,710 ఉన్న బేడ,బుడుగ జంగాలకు,మరికొన్ని కులాలు కలిపి 1,71,682తో గ్రూపు -1 గా ఏర్పాటు చేసిన నేపథ్యంలో అన్ని రంగాలలో వెనకబడి ఏజెన్సీ ప్రాంతాలలో ఏలాంటి హక్కులు లేకుండా పేదరికంలో మగ్గుతున్న 3వ అతిపెద్ద 1,33,072 " నేతకాని కులానికి,"మహర్ "మరికొన్ని కులాలను కలిపి గ్రూపు సిలో ఉంచి మెరుగైన ప్రయోజనాలను పొంది,అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన మాల,ఇతర కులాలను గ్రూపు డిలో చేర్చి అన్ని రంగాల్లో వెనుకబడ్డ నేతకాని కులానికి న్యాయం చేయాలని ఎస్సి వర్గీకరణ ఏకసభ్య కమీషన్ ఛైర్మన్ ను సునార్కర్ రాంబాబు కోరారు.ఈ కార్యక్రమంలో జాడి గంగాధర్,నేతకాని మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,మహిళ జిల్లా అధ్యక్షురాలు కామెర అనూష,రాష్ట్ర యువజన అధ్యక్షులు అనపర్తి యువరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుమ్మిడి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్పీఐ (ఎ) మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులుగా రహమత్ ఖాన్



**మందమర్రి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆతవాలే) పార్టీ జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులుగా మహమ్మద్ రహమత్ ఖాన్ ను నియమిస్తూ ఆర్పిఐ (ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్ నియామక పత్రాన్ని అందచేశారు.శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆయన మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేసి సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.అనంతరం మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు రహమత్ ఖాన్ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తానని, జిల్లాలో పార్టీని ప్రజల ముందుకు తీసుకు పోవడానికి నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్,జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పులిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి ఎండీ యాకూబ్,నాయకులు ఎండి రహీం బాబా, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు..



**శంకర్‌పల్లి,ఫిబ్రవరి 28 (సూర్యరేఖ)** శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం కోటి శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఉదయం మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో గల కాళికామాత ఆలయంలో టైలరింగ్ సభ్యులంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చారు.ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ...ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని,ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డేను జరుపుకుంటారని, టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు.ఎంతోమంది నిరుద్యోగులకు, గృహిణులకు ఉపాధి కల్పించే వృత్తి టైలరింగ్ అన్నారు.కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ,కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ,టైలరింగ్ చేసే ప్రతి ఒక్కరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందాలని కోరారు.ఈ సందర్భంగా మండల,మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జగన్,శివకుమార్,సతీష్, దేవరాజ్, యాదయ్య, బిక్షపతి రాజు,శ్రీనివాస్,ప్రభు, వెంకట్రావు,మహేష్ కుమార్,రమేష్ కుమార్,సురేష్ కుమార్, పద్మయ్య,రాములు,రవి,ఆరిఫ్,సాదత్, టవర్ సతీష్, శంకర్, శ్రీను,ప్రసాద్, శ్రీరామ్, మదన్, తదితరులు ఉన్నారు.

## టీయూడబ్ల్యూజే - ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం..

**జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం..**

**జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..త్వరలో జిల్లా మహాసభలు.**

**యూనియన్ రాష్ట్ర కార్యదర్శి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి**



**రంగారెడ్డి,ఫిబ్రవరి 28** రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే - ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రుర్ లోని శ్రీరస్థ బ్యాంకెట్ హాల్ లో జరిగింది.ఈ సందర్భంగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు.ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు,ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా,సత్యనారాయణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్,ప్రసాద్,సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పాండు,వెగ్గలం శ్యామ్,బద్దుల మల్లేష్ యాదవ్,దర్శనం జంగయ్య,రచ్చ శేఖర్,ఆవంచ సురేందర్,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి







## శాంతినగర్‌లో అధికారులతో కలిసి పర్యటన.. సమస్యలు తెలుసుకున్న రాజేంద్రనగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ వ్యాప్తంగా నెలకొన్న సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం పరిసర ప్రాంతంలో నూతన పైప్ లైన్,సిసి రోడ్ల కోసం జలమండలి,మున్సిపల్ విభాగాల అధికారులు,బస్తీ ముఖ్య నాయకులు స్థానికులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు మొరపెట్టుకున్నారు. బస్తీలలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయిస్తానని, ఆయన ప్రజలకు హామి ఇచ్చారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోనే మైలార్ దేవ్‌పల్లి డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు శక్తివంఛన లేకుండా శ్రమిస్తున్నామని పేర్కొన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యల పట్ల అలుపెరగని కృషి చేస్తున్నామన్నారు.ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తేవాలని, పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు.సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్‌లో సమస్యలు పునరావృతమవ్వకుండా పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు.డివిజన్ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని కాలనీలు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,డ్రైనేజీ నిర్మాణాలతో పాటు అన్ని రకాలుగా డివిజన్ ని ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, రమేష్ రెడ్డి,రాజు,తలారి చిన్న, కొండల్ ముదిరాజ్, అంజి,మహమ్మద్,పాండు యాదవ్, శంకర్ రెడ్డి,జలమండలి మేనేజర్ రేణుక, ప్రసాద్, మున్సిపల్ ఏఈ నరసింహా మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, వినయ్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం...

**మైలార్‌దేవ్ పల్లి డివిజన్ మార్కండేయనగర్‌లో అమావాస్య అన్నదానం**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని మార్కండేయనగర్ పోచమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు,నవోదయ యూత్ కమిటీ సభ్యులు అన్నారు.గురువారం అమావాస్య సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయ అవరణలో కమిటీ,నవోదయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అన్నదానం స్వీకరించడానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పదని వ్యాఖ్యానించారు. అన్నదానంను చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రస్తుతం ఈ అమావాస్య నుంచి అన్నదాన కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఇకపై ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ,కైరంకొండ శంకర్,శిరాందాస్ నరేందర్,కోట శ్యామ్,వర్కాల చందు,నరేష్,నర్సింహా,నవోదయ యూత్ అధ్యక్షులు కోట పవన్,యూత్ కమిటీ సభ్యులు మల్లేష్,ప్రభాకర్,విజయ్,అరుణ్,శివ,భరత్,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వైకుంట ప్రాంతంలో హెచ్చరిక బోర్డు,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఫారెస్ట్ అధికారులు




**రామాయంపేట,ఫిబ్రవరి28(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వైకుంట ప్రాంతంలో గత మూడు రోజుల క్రితం ఒక లేగ దూడను చిరుతపులి దాడి చేసి చంపి తినివేసింది.అదేవిధంగా వ్యవసాయ పొలం వద్ద కాపలాగా ఉన్న కుక్కను చిరుతపులి దాడి చేసి చంపి తినివేసిన విషయం పాఠకులకు విదితమే.ఈ ఘటనల నేపథ్యంలో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు.రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది ఆ ప్రాంతాన్ని గురువారం సందర్శించి పరిశీలించారు.అలాగే రేంజ్ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం చిరుతపులి సంచరిస్తున్న సర్వైకుంట ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రేంజ్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ..వ్యవసాయదారులు,ప్రజలు సర్వైకుంట ప్రాంతంలో లేగ దూడలను రాత్రి వేళలో కట్టేయకూడదని,రాత్రివేళలో రైతులు అక్కడికి ఎవరు వెళ్ళకూడదని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ విషయంలో తాము సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చిరుతపులి ఆనవాళ్లు గుర్తించి త్వరలోనే చిరుతపులిని పట్టి బంధిస్తామని ఆయన తెలియజేశారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్.**

**-ఉద్యోగ విరమణ పొందిన అధికారిని సన్మానించి,జ్ఞాపిక అందచేసిన కమీషనర్.**



**రామగుండం,ఫిబ్రవరి28(సూర్యరేఖ):** ఉద్యోగంలో పదవీ విరమణ పొందిన తర్వాత తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైని రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో కమీషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని విరమణ పొందుతున్న ట్రాఫిక్ ఏఎస్సై వెంకటేశ్వర్లును అతని కుటుంబ సభ్యులను శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు సేవా చేయడానికి పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని,వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి సూచించారు.ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,సూపరింటెండెంట్ సంధ్య,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్,మల్లేశం,సంపత్,రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం,స్వామి,పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి జీవితంలోనూ పదవి విరమణ సహజ పరిణామం..

**ధనపతి విశ్రాంత జీవితం సుఖశాంతులతో గడపాలి..**

**వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.సి.హెచ్ విద్యాసాగర్**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** ప్రతి ఉద్యోగి జీవితంలోనూ పదవి విరమణ సహజ పరిణామం అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.సి.హెచ్ విద్యాసాగర్ అన్నారు.ప్రతి ఉద్యోగి ఏ ఇబ్బందులు లేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ప్రశాంతంగా పదవీ విరమణ చేసి విశ్రాంత జీవితం గడపాలని కోరుకుంటారని ఆయన వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఆఫీస్ సబార్డినేట్ ధనపతి ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ధనపతిని రిజిస్ట్రార్ సత్కరించారు.ఇన్నాళ్లు విశ్వవిద్యాలయానికి ఆయన అందించిన సేవల్ని అభినందించారు. ధనపతి విశ్రాంత జీవితం సుఖశాంతులతో గడపాలని రిజిస్ట్రార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు,బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించడం పట్ల నిరసన..


**చిత్రపటాన్ని తిరిగి ఏర్పాటుచేయాలని డిమాండ్**




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** ఢిల్లీలో సీఎం కార్యాలయంలో గత పదిహేను సంవత్సరాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసేదని,ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం చిత్రపటాన్ని తొలగించడం బాధకరమని పచ్చ అనిత,పంబాల రాజు,లు అన్నారు.ఈ మేరకు వారు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నూతన ప్రభుత్వం ఇష్టారీతిగా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం బాధకరమన్నారు.బీజేపీ ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.తొలగించిన అంబేద్కర్ చిత్రపటాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గొడుగు సంజీవ,పత్యారా నరసింహ, కే.శంకర్రావు,కావలి అనంతరం,మంత్రి చంద్రశేఖర్,నామాల భీమయ్య,మల్లేపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**మందమర్రి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నిమ్ మాట్లాడుతూ. సైన్స్ కు మన జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని,నేడు మనం అనుభవిస్తున్న అన్ని రకాల సౌలభ్యాలు, సౌకర్యాలు సైన్స్ వల్లనేనని,అందుకు కృషిచేసిన శాస్త్రవేత్తలకు మనం రుణపడి ఉన్నామని అన్నారు. విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజం లోని మూఢత్వాన్ని తొలగించగలమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన,రంగోలి,క్విజ్ వ్యాసరచన తదితర అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా వారు స్వయంగా తయారు చేసిన పరికరాల గురించి వాటి పని విధానం గురించి వివరించిన విధానం పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పరిజ్ఞానంతోనే మానవ మనుగడ అభివృద్ధి





### అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాల సైన్స్ ఫెయిర్ లో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి28(సూర్య రేఖ)** మానవుడిని చీకటి నుంచి వెలుగు వైపుకు నడిపే సాధనం శాస్త్రీయ పరిజ్ఞానమే అని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.మనిషి నూతన ఆవిష్కరణలను పెంపొందిస్తూ,అన్వేషిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.అత్తాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సమాజంలో అంధకారం ఆవరించినప్పుడు వెలుగులు నింపుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే ఏకైక సాధనం శాస్త్రీయత అని వివరించారు.శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకుపోగలదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక చొరవ అభినందనీయమని వివరించారు.అందుకు తన వంతు సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు.



విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని,కోవిడ్ వంటి మహమ్మారి కాలంలో సైతం సైన్స్ గణనీయమైన ఉన్నతమైన పాత్రను పోషించిందని గుర్తు చేశారు.మానవాళి అభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎనలేనిదని కొనియాడారు.

# గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం






**- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం**

**- ఉప్పల్ నియోజకవర్గం నుంచి హాజరైన పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి28(సూర్యరేఖ):**గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఏఐసీసీ మాజీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన ఇంఛార్జీగా వచ్చిన మీనాక్షి నటరాజన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్‌గౌడ్ సూచించారు.పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించి మెజారిటీ స్థానాలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీకి సాధ్యంకాని కుల గణన,ఎస్సీ వర్గీకరణ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు.మొదటి సంవత్సరమే 56 వేల ఉద్యోగాలు,కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో కంటే ఎక్కువ,రైతు రుణమాఫీ,మొదటి సంవత్సరంలోనే బీఆర్ఎస్ 10 ఏళ్ల కంటే అధికంగా ఉచిత బస్సు సౌకర్యం,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే మహిళలకు అందుబాటులో కులగణన,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,మీనాక్షి నటరాజన్‌కు పరమేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

**చేగుంట,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్,డ్రాయింగ్ పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్గదర్శక పాఠశాలలు, ప్రాజెక్ట్ గ్రామాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,గ్రామాభివృద్ధి కమిటీ (విడిసి),పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) సభ్యులు,మండల,జిల్లా స్థాయి విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మెదక్ జిల్లా,వడియారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎస్ఎం సెహ్గల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 5 పాఠశాలల నుండి 80 మంది విద్యార్థులు పాల్గొని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు సంబంధించి 45 వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులు స్థిరత్వం మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించేలా రూపొందించబడ్డాయి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ" అనే థీమ్ పై ప్రదర్శించిన ప్రాజెక్టులలో అధికార భవనాల్లో పైకప్పు వర్షపు నీటి సంకలన విధానం, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ సాగు విధానాలు, ద్రవ వ్యర్థ నిర్వహణ వ్యవస్థలు, సామూహిక సోక్ పిట్స్, గృహ మరియు తాగునీటి కోసం వర్షపు నీటి సేకరణ విధానాలు వంటి అంశాలు ప్రదర్శించబడ్డాయి. పర్యావరణ కాలుష్యం మరియు దాని ప్రభావాలపై 30 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీలో పాల్గొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ లో చిన్న పిల్లల సృజనాత్మకత మరియు వారి శాస్త్రీయ ఆలోచనా విధానం ఆకట్టుకుంది. వారు శాస్త్రీయ సూత్రాలను ఉపయోగించి సమకాలీన సమస్యలకు పరిష్కారాలు కనుగొనడంలో చూపించిన ప్రతిభ ఉత్సాహపరచింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండ



వడియారం ఎచ్ ఎమ్, మసాయిపేట్ మండల విద్యాధికారి శ్రీమతి లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది కరీంనగర్ ఉపాధ్యాయుడు పెంట గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రద్దు చేయాలి



**పెద్దపల్లి,ఫిబ్రవరి28(సూర్యరేఖ)** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ మోబిన్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు అక్బర్ అలీల్,జావీద్ భాయ్,జామే మస్జిద్ ఇమామ్ యూసుఫ్ జానీ,ముఫ్తీ ఇస్తెకాముద్దీన్,సయ్యద్ మస్రత్,సైఫుల్లా ఖాన్ తబ్రేజ్,అబ్దుల్ మన్నన్,ఇమ్రాన్, సయ్యద్ఫ లావుద్దీన్,సయ్యద్ మతీన్ లు పాల్గొన్నారు.

## దుర్గానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవం..




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 28** విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆసక్తిని పెంపొందించేందుకు చొరవతో పనిచేస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్.సుజాత అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.పాఠశాల సైన్స్ టీచర్లు విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తిని పెంపొందించేలా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ...విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించార న్నారు.అలాగే,పరిశోధనా రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు.ఆమె సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి,వెంకట రాములు, పద్మ పాల్గొన్నారు.

## శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి28** విద్యార్థి దశ నుంచే స్వయం పరిపాలన గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శివరాంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పి.నర్సింహ్మలు తెలిపారు.శుక్రవారం రాజేంద్రనగర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల శివరాంపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విధ్యార్థులే,ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు.ఎంఈవోగా టి.పుష్పాంజని ప్రిన్సిపల్ గా వై.శ్రీవాణి,ఉపాధ్యాయులుగా అంకిత, అనురాధ, స్నేహరికా, రోహిణి, అమర్,వీ.కార్తీక్,బీ.కార్తీక్ తమ విధులను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు పి.నర్సింహ్మలు,ఉపాధ్యాయులు పి.నిర్మలాదేవి, జే.హరిత,ఎంపీ రాజులు పర్యవేక్షించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

## మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి..

**పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్**




**మందమర్రి,ఫిబ్రవరి 28(సూర్యరేఖ)** సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తేదీన సిఈఆర్ క్లబ్ లో జరుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మందమర్రి ఏరియాలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులు (మహిళలు), మహిళా ఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామాల మహిళలు పాల్గొని వేడుకలను విజయ వంతం చేయాలని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 4 వ తారీకు ఉదయం పది గంటలకు సిఈఆర్ క్లబ్ లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం పడుతుందని,ఇట్టి పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.అదేవిధంగా ఈ నెల 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున సిఈఆర్ క్లబ్ లో మహిళా దినోత్సవ కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా మొదటి,రెండవ,మూడోవ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులను సైతం అందజేస్తామని వారు తెలిపారు.




# 'రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో'

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజినీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు.  సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



## 'రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో'

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజినీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు.  సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



# మనసు మార్చుకుంటున్న వీరమల్లు ?

ఫిబ్రవరి నెల అయిపోయింది. మార్చిలోకి అడుగుపెట్టబోతున్నాం. ముందు నుంచి చెబుతూ వచ్చిన ప్రకారమైతే హరిహర వీరమల్లు విడుదలకు ఇంకో 27 రోజులు మాత్రమే ఉంది. ఇంకొంత షూట్ బాలన్స్ ఉందని టాక్. పవన్ కళ్యాణ్ మరో నాలుగైదు రోజులు డేట్స్ ఇస్తే అయిపోతుందట. కానీ ఆరోగ్యం, అసెంబ్లీ సమావేశాలు తదితర కారణాలు స్పీడ్ బ్రేకర్స్ లా మారాయి. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం వీరమల్లు రావడం అనుమానంగానే ఉంది. అందుకే మార్చ్ 28, 29 రావాలని ఫిక్సయిపోయిన నితిన్ రాబిన్ హుడ్, సితార సంస్థ మ్యాడ్ స్క్వేర్ రెండూ ప్రమోషన్ల వేగాన్ని అమాంతం పెంచే పనిలో పడ్డాయి. ఒకవేళ వీరమల్లు వాయిదా తప్పని పక్షంలో ఏప్రిల్ 11, 18 రెండు తేదీలను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అనుష్క ఘాటీ కనక మూడో వారం నుంచి తప్పుకుంటే ఆ డేట్ సానుకూలంగా ఉంటుంది. కానీ ప్రస్తుతానికి యువి క్రియేషన్స్, దర్శకుడు క్రిష్ పోస్ట్ పోన్ గురించి ఎలాంటి సూచనలు ఇవ్వడం లేదు. నిర్ణయం మార్పు లేదనే తరహాలోనే సంకేతం ఇస్తున్నారు. ఒకవేళ పదకొండు అనుకుంటే కేవలం రెండు వారాల సమయం సరిపోతుందా అంటే ఠక్కున చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటిదాకా టీజర్, రెండు లిరికల్ వీడియోస్ మాత్రమే వచ్చాయి. అసలైన ట్రైలర్ ఎప్పుడు వస్తుందో క్లారిటీ లేదు. సో ఏదో ఒకటి నిర్మాత ఏఎం రత్నం టీమ్ నుంచి అఫీషియల్ నోట్ రావడం అవసరం. ఒకవేళ మార్చి 28 అనుకుంటే పబ్లిసిటీ ప్లాన్ మార్చుకోవాలి. లేదంటే మారిన సంగతిని ప్రకటించాలి. హైప్ విషయంలో ఇంకా వెనుకబడే ఉన్న హరిహర వీరమల్లు ఓపెనింగ్స్ పరంగా ఫ్యాన్స్, జనసేన వర్గాల నుంచి మద్దతు పుష్కలంగా ఉంటుంది.

# కళ్యాణ్ రామ్ 21 ఆలస్యానికి కారణమేంటి

నందమూరి కళ్యాణ్ రామ్ తెర మీద కనిపించి ఏడాది దాటేసింది. 2023 డిసెంబర్ లో డెవిల్ రిలీజయ్యాక మళ్ళీ దర్శనం లేదు. దీంతో పాటు అదే ఏడాది అమిగోస్ రూపంలో మొత్తం రెండు ఫ్లాపులు చవి చూసి కొంత బ్రేక్ తీసుకున్నాడు. అయితే తన ఇరవై ఒకటవ సినిమా మీద మంచి అంచనాలే నెలకొన్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ సంవత్సరానికి పైగానే నిర్మాణంలో ఉంది. పలు టైటిల్స్ ప్రచారంలోకి వచ్చాయి. మెరుపు, రుద్ర అంటూ ఫిలిం నగర్ లో మాట్లాడుకున్నారు కానీ ఫైనల్ గా ఏది ఫిక్స్ చేస్తారనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు.షూట్ చివరి దశకు చేరుకుంది. మేజర్ ఫేమ్ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో మరో ప్రధాన ఆకర్షణ సీనియర్ హీరోయిన్ విజయశాంతి. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నటించను అని చెప్పిన రాములమ్మ ఈ కళ్యాణ్ రామ్ కథ విపరీతంగా నచ్చడం వల్ల ఓకే చెప్పారు. పైగా కర్తవ్యం పోలీస్ ఆఫీసర్ వైజయంతి పాత్రని రీ క్రియేట్ చేయడంతో ప్రత్యేక అంచనాలు నెలకొన్నాయి. విరూపాక్ష, మంగళవారం ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చడం మరో అట్రాక్షన్. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పుడు సరైన రీతిలో ప్రమోషన్ చేసుకుంటే ఖచ్చితంగా అంచనాలు రేపొచ్చు. ఆలస్యానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. ఓటిటి డీల్ తో పాటు వేసవి మొత్తం పెద్ద సినిమాలతో రిలీజ్ డేట్లు లాకైపోవడంతో సరైన తేదీ కోసం చూస్తున్నారట. దేవరతో తమ్ముడు జూనియర్ ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్ అందుకున్నాక అన్న కళ్యాణ్ రామ్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,